RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 280 పేజీలు - 08 శుక్రవారం 04 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఔట్..?

## మంత్రివర్గం నుంచి ఉద్వాసన

- రాజీనామాకు నిరాకరించిన సురేఖ
- బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్
- గవర్నర్‌కు సిఎం రేవంత్ రెడ్డి లేఖ
- సిఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..
- చిన్నారెడ్డి పైనా కాంగ్రెస్ పార్టీ వేటు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించిన పరిణామమే చోటుచేసుకుంది. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో, ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రతిపాదించిన అధికారిక సిఫార్సు లేఖను సీఎంఓ ఇప్పటికే గౌరవ గవర్నర్‌కు పంపించింది. కొంత కాలంగా కొండా సురేఖ వ్యవహారశైలి ప్రభుత్వానికి, పార్టీకి ఇబ్బందికరంగా మారింది. సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి సీఎం కుటుంబసభ్యులను టార్గెట్ చేయడం, కొండా సురేఖ కుమార్తె సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ పదవుల నుంచి తప్పించాలని సిఫారసు చేయడంతో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో మిగతా2లో...



# ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

● ఏ దేశమూ ఇరాన్‌కు సహాయం చేయకూడదు ● ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తాం ● ఇరాన్‌తో వాణిజ్యంపై భారత్‌కు అమెరికా హెచ్చరిక! ● మోదీ, ఇరాన్ అధ్యక్షుడు భేటీ నేపథ్యంలో వ్యాఖ్యలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3:** ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో మిగతా2లో...

## ఉద్యమాల ఖిల్లా నుంచే.. గులాబీ గర్జన




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3:** సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు నీటి విడుదల షెడ్యూల్‌ను ఈ నెల 14లోపు ప్రకటించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మిగతా2లో...

## మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి

● కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలి

● బీజేపీకి మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3:** తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. మిగతా2లో...

## కేబినేట్‌లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..

● సురేఖ, చిన్నారెడ్డి స్థానంలో కొత్త వారికి చాన్స్ ● ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా గద్వాల విజయ లక్ష్మి ● రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద ● కుడా చైర్ పర్సన్‌గా గుండు సుధారాణికి చాన్స్ ● బీసీ వర్గానికి చెందిన మహిళలకు అవకాశం




## ఎస్ఐఆర్‌లో ఆ భాధ్యత మాత్రమే బిఎల్ఎలది: హైకోర్టు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3:** దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల్లో ధ్రువీకరించలేని తప్పుడు వివరాలకు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల(బిఎల్ఏ)ను బాధ్యులుగా చేయలేమని ఢిల్లీ హైకోర్టు గురువారం స్పష్టం చేసింది. బూత్ స్థాయి మిగతా2లో...


## ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా చెన్నై

- మోటార్‌స్పోర్ట్స్ సిటీ"ని ఏర్పాటు
- చెన్నై నగరం వేదికగా ఒలింపిక్స్
- సీఎం విజయ్ సంచలన ప్రకటన




## 9 రోజుల్లోనే రూ.9వేల కోట్ల రైతుభరోసా చెల్లించాం

### - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3:** తమ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు రూ.36 వేల కోట్ల నిధులను రైతుభరోసా కింద రైతులకు అందించినట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ చార్జ్ షీట్ కాదని, పదేళ్ల రైతు వ్యతిరేక పాలనపై ప్రజల చార్జ్‌షీట్‌కు ఆ పార్టీ సమాధానం మిగతా2లో...

## నేనేం తప్పు చేయకున్నా.. నన్ను బర్తరఫ్ చేశారు: కొండా సురేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3:** తానింకా రాజీ నామా చేయలేదని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఎఐసిసి మల్లిఖార్జున ఖర్గేకు వివరణ ఇచ్చినా..తనను బలి చేయడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..అధిష్టానానికి రాసిన లేఖను విడుదల చేస్తున్నానని, తన వివరణ అడగకుండానే తనను మిగతా2లో...



# ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. "అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుంది" అని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు. "అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించం" అని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు. గత ఆరు నెలలుగా పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవలి వారాల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరిగాయి. ఇరాన్ లక్ష్యాలపై రాత్రికి రాత్రే భారీ దాడులు చేశామని, అవసరమైతే మరోసారి దాడికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరోవైపు, ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. తమ దేశం యుద్ధరంగంలో, దౌత్యపరంగా, ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కోవడంలో కొత్త వ్యూహాన్ని అవలంబించిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసెన్ రెజాయీ హెచ్చరించారు. తమ కొత్త వ్యూహం అమెరికా పునాదులను కదిలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఔట్..?

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలనాపరమైన, నామినేటెడ్ పదవుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, కేకే కుమార్తె గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంబంధిత రంగాలు, అభివృద్ధి సంస్థలకు కూడా నూతన సారథులను ప్రకటిస్తూ ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద నియామకానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ నేత శారదకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా ఆ వర్గానికి పెద్దపీట వేసినట్లయింది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించి కీలకమైన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీఠాన్ని కూడా భర్తీ చేశారు. మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కుడా ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కొండా సురేఖను తప్పించినందున ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయంలో సుధారాణికి ఈ ప్రాధాన్యత ఇచ్చారు. కేబినెట్ నుంచి కొండా సురేఖ తొలగింపు మరియు నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ రాష్ట్ర రాజకీయంలో సంచలనంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంపై కొండా సురేఖ వర్గీయుల ప్రతిస్పందన ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారగా, రేవంత్ రెడ్డి మాత్రం తన నిర్ణయాలతో పాలనపై మరియు పార్టీపై తనకున్న పూర్తి పట్టును స్పష్టం చేశారు. రాజీనామా చేయాలని అధిష్టానం సూచించినా వెనక్కి తగ్గని కొండా సురేఖపై నేరుగా బర్తరఫ్ వేటు వేయడం, అదే సమయంలో కీలక నామినేటెడ్ పోస్టులను నింపడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాజకీయ, పరిపాలనా ముద్రను బలంగా చాటుకుంది. సురేఖ న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి, తనపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను తీవ్రంగా ప్రశ్నించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై పార్టీ చర్య తీసుకోవాలనుకుంటే, ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే 'షో-కాజ్ నోటీసు' (వివరణ కోరే నోటీసు) జారీ చేయాలని ఆమె వాదించారు. ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నాయకులపై సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో, సురేఖపై చర్యలు తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పుడు ముఖ్యమంత్రికి, కొండా కుటుంబానికి మధ్య ప్రత్యక్ష ఘర్షణగా మారింది.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుండి నల్గొండ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని, అక్కడ చంచల్‌గూడ-సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

# కేబినేట్‌లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3: రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద నియమితులయ్యారు. తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణకు సంబంధించిన వివాదం నడుస్తున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘా రెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా చిన్నారెడ్డి కూడా విమర్శల పాలయ్యారు.

కొండా సురేఖ తన పైన చర్యల సమయంలో బీసీ కార్డు తెర మీదకు తెచ్చారు. దీంతో.. చిన్నారెడ్డి పైనా చర్యలు వెంటనే తీసుకున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వీరి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టారు.

చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల విజయ లక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సురేఖ ను బర్తరఫ్ చేయటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) ఛైర్ పర్సన్ గా నియమించారు. ఇక.. సురేఖ స్థానంలో కేబినెట్ లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ స్థానంలో కొత్త మంత్రి గా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తి గా మారింది. ఇక.. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో వీరిద్దరి పైనా చర్యలు తీసుకోవాలని రేవంత్ పట్టు బట్టినట్లు తెలుస్తోంది. ఫలితంగా హైకమాండ్ ఆమోదంతో వేటు వేసారు.

# పరకాల నుంచి సీఎం పోటీ చేయాలి

**రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నా**
**నా తల్లికి అన్యాయం జరిగింది**
**బర్తరఫ్ నన్ను తీవ్రంగా బాధించింది**
**మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు**
**సురేఖ కుమార్తె కొండా సుస్మిత ఫైర్**

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3: తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్తరఫ్ చేయడం రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నిర్ణయంపై సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె శాపనార్థాలు పెట్టారు. తల్లి బర్తరఫ్‌పై స్పందించిన సుస్మిత "నా తల్లికి అన్యాయం జరిగింది. ఆమె పట్ల అనుసరించిన తీరు నన్ను తీవ్రంగా బాధించింది. మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు. నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అని వ్యాఖ్యానిం చారు. అంతేకాకుండా, "నా తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నాను" అని పేర్కొన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత హోదాలో ఒక వ్యక్తిని ఉద్దేశించినవే తప్ప, ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సోదరుడికి సంబంధించిన ఓ షెల్ కంపెనీకి తక్కువ ధరకు విలువైన భూములను కేటాయించారని సుస్మిత చేసిన ఆరోపణలతో ఈ వివాదం మొదలైంది. దీనికి తోడు, టికెట్ల కేటాయింపులో నగదు ప్రమేయం ఉందంటూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ దుమారాన్ని మరింత పెంచాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని, కొండా సురేఖ తొలగింపునకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, చిన్నారెడ్డి నియామకాన్ని కూడా రద్దు చేశారు. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు సిఫార్సులు పంపారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలతో తనకు ఎటువంటి సంబంధం లేదని కొండా సురేఖ గతంలోనే ప్రకటించినప్పటికీ, ఆమెపై వేటు తప్పలేదు.

# ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా చెన్నై

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 3: తమిళనాడు రాజధాని చెన్నైను ప్రపంచ స్పోర్ట్ హబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. తమిళనాడు స్పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఒలింపిక్ సిటీని అభివృద్ధి చేస్తామని సిఎం ప్రకటించారు. దీని కోసం పటిష్టమైన ప్రణాళికను రూపొందిస్తామన్నారు. అధునాతన సౌకర్యాలతో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి చెన్నైని ప్రపంచ ఒలింపిక్ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. అంతేగాక ఫార్ములా వన్ రేసుల కోసం చెన్నై నగరాన్ని సిద్ధం చేస్తామన్నారు. ప్రపంచ స్థాయి మోటార్ స్పోర్ట్ పోటీలు జరిగేలా ట్రాక్‌లను నిర్మిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో చెన్నైని ప్రపంచ క్రీడా నగరంగా మార్చడమే లక్షంగా ముందుకు సాగుతామని సిఎం ప్రకటించారు.

# ఉద్యమాల ఖిల్లా నుంచే.. గులాబీ గర్జన

(మొదటి పేజీ తరువాయి)

నిర్దేశిత గడువులోగా షెడ్యూల్ ప్రకటించకపోతే కోదాడ నుంచి హాలియా వరకు వేలాది మంది రైతులతో పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడలో బిఆర్ఎస్ నిర్వహించిన రైతు మహాధర్నాలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు ఉన్నప్పటికీ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కెటిఆర్ విమర్శించారు. ఎన్ని తడులు నీరు విడుదల చేస్తారు.. ఎప్పుడెప్పుడు విడుదల చేస్తారు. వారబందీ విధానం అమలు చేస్తారా అనే అంశాలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ రైతుల సాగునీటి సమస్యను పట్టించు కోవడం లేదని ఆయన ఆరోపించారు. 2003లో సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల కోసం కెసిఆర్ పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఇప్పుడు రైతుల సమస్యలను తెలుసుకునేందుకు తాను కూడా పాదయాత్ర చేస్తానన్నారు. కాంగ్రెస్‌కు ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

# 9 రోజుల్లోనే రూ.9వేల కోట్ల రైతుభరోసా చెల్లించాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతు వినాశనం జరిగితే కాంగ్రెస్ రెండున్నరేళ్లలో రైతు వికాసం జరిగిందని ఆ ప్రకటనలో గుర్తు చేశారు.రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. 20142018 వరకు రైతుబంధు అనే పథకమే లేదని బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేసుకోవాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతుబంధు ప్రారంభించిన తర్వాత కూడా ప్రతి విడత నిధుల కోసం రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చిందని తెలిపారు. రూ.6 వేల కోట్లతో మొక్కజొన్న, రూ.2 వేల కోట్లతో జొన్నలు కొనుగోలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతుకు పెట్టుబడి సాయంతో పాటు 42.16 లక్షల మంది రైతులకు రైతుబీమా ద్వారా రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమాను కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

# ఎస్ఐఆర్‌లో ఆ భాధ్యత మాత్రమే బిఎల్ఎలది: హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఏజెంట్లు ఓటరు ఫోటో వంటి ధ్రువీకరించగల సమాచారానికి మాత్రమే బాధ్యత వహిస్తారని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫారాల్లోని అన్ని వివరాలను తాము వ్యక్తిగతంగా ధ్రువీకరించాలని హామీ ఇస్తూ బిఎల్ఎలు వ్యక్తిగత అంటర్‌టేకింగ్ ఇవ్వాలన్న నిబంధనను పిటిషనర్లు హైకోర్టులో సవాలు చేశారు. ఈ మేరకు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, డిపిసిసి బూత్ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ పిటిషన్లు వేశారు. ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేసే సమాచారం మొత్తం సంబంధిత ఓటరుకే ప్రత్యేకంగా తెలిసినదని, బిఎల్ఎ పాత్ర కేవలం ఓటరుకు సహాయం చేయడానికే పరిమితమని పిటిషనర్లు వాదించారు. అందువల్ల ఆ వివరాలన్నింటినీ బిఎల్ఎ వ్యక్తిగతంగా ధ్రువీకరించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.దీనిపై హైకోర్టు విచారణ జరిపి, ఎన్యూమరేషన్ ఫారంలోని మొత్తం సమాచారానికి బిఎల్ఎను బాధ్యుడిగా చేయలేమని, ఆ సమాచారాన్ని బిఎల్ఏ ధ్రువీకరించే పరిస్థితి ఉండదని పేర్కొంది. 2002 ఓటర్ల జాబితా, తుది 2025 ఓటర్ల జాబితా ఈసిఐ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, లేదంటే ఈసిఐ నుంచి భౌతిక ప్రతులను పొందవచ్చని కూడా హైకోర్టు తెలిపింది. ఎస్ఐఆర్ నిర్వహణకు ఆధారంగా ఉపయోగిస్తున్న ఓటర్ల జాబితాల భౌతిక ప్రతులను పిటిషనర్లు 2026 మే వరకూ నిర్ణీత రుసుము చెల్లించి కోరవచ్చని కోర్టు పేర్కొంది.

# నేనేం తప్పు చేయకున్నా.. నన్ను బర్తరఫ్ చేశారు: కొండా సురేఖ

(మొదటి పేజీ తరువాయి)

బర్తఫ్ చేశారని, ఏఐసిసి ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కు కూడా నా బాధంతా చెప్పుకున్నారని తెలియజేశారు. తనకూతురు ఇండిపెండింట్.. తనతో తనకు సంబంధం లేదని.. తన ఫ్యామిలీ తనది అని కొండా సురేఖ పేర్కొన్నారు.

తన బిడ్డ మాట్లాడితే తనను బాధ్యురాలిని చేస్తున్నారని.. తానేం చేయాలి? అని ప్రశ్నించారు. రాజీనామా చేయమని తనను అడగలేదని, తాను చేయలేదని చెప్పారు. రాజకీయాల్లోకి రావాలని తనకు కోరిక ఉందని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు.

# తొర్రూర్ వికాస్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 3: తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలల్లో గురువారం ముందస్తు కృష్ణాష్టమి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు గోపిక, కృష్ణుల వేషధారణలతో వచ్చి నృత్యాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, ఉట్టి కొట్టే కార్యక్రమం అహుతులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ శ్రీకృష్ణునీ జీవన విధానం నుండి మనం ఎన్నో విషయాలు నేర్చుకోవాలని, ఆయన చెప్పిన భగవద్గీత మన జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.వి.రెడ్డి,ప్రిన్సిపాల్ లు వేణుమాధవ్, నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్స్ రాజు, లింగమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 3: తొర్రూర్ పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో కోలాటం ఆడి, ఉట్టి కొట్టి సందడి చేశారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణుడు, కుచేలుడి మధ్య స్నేహాన్ని, శ్రీకృష్ణుడి గొప్పతనాన్ని, భారతాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శారద దేవి, ఉపాధ్యాయులు విమలా దేవి, ఎస్కే దర్గా హుస్సేన్, జి. రేణుక, రోజా, మౌనిక, మమత, పల్లవి, సమ్మక, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.


# మున్సిపల్ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా చిదురాల యాకస్వామి



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 3: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మున్సిపల్ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా చిదురాల యాకస్వామి నియమితులయ్యారు. ఫోరం చైర్మన్ డా. చీమ శ్రీనివాస్, ఉద్యమ కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాకస్వామి మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన మున్సిపల్ కార్మికులకు న్యాయం జరిగేలా, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన నియామకంపై పలువురు ఉద్యమకారులు, కార్మికులు అభినందనలు తెలిపారు.

# కబేళాలకు అక్రమంగా తరలిస్తున్న 26 ఆవులను పట్టుకున్న బజరంగ్ దళ్ కార్యకర్తలు

**- రాజమండ్రి నుంచి బహదూర్‌పురకు తరలిస్తుండగా ధర్మోజిగూడెం వద్ద పట్టివేత**





తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 3: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామం వద్ద కబేళాలకు అక్రమంగా తరలిస్తున్న 26 ఆవులను బజరంగ్ దళ్ కార్యకర్తలు పట్టుకున్నారు. రాజమండ్రి నుంచి బహదూర్‌పురకు ఆవులను తరలిస్తున్నట్లు గుర్తించిన కార్యకర్తలు వాహనాన్ని అడ్డుకుని ఆవులను కాపాడారు. అనంతరం ఈ విషయాన్ని చౌటుప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆవులను, తరలింపునకు సంబంధించిన వాహనాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆవులను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్ కార్యకర్తలు కోరారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

**● తొర్రూరులో 1000 రోజుల విజయోత్సవ సంబరాలు ● భారీ బైక్ ర్యాలీ.. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ..**







తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 3: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 1000 రోజుల్లో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ముందుకు సాగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి వెయ్యి రోజుల విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ లతో కలిసి రవీంద్ర చారి మాట్లాడారు. ఈ వెయ్యి రోజుల పండుగలో అన్ని రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. రైతులు, మహిళలు, వ్యవసాయ కూలీలు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చి రూ. 2 లక్షల వరకు పంట రుణాల మాఫీ ద్వారా దాదాపు 25.35లక్షల మంది రైతులకు రుణ విముక్తి కలిగించిందన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ. 12వేలకు పెంచి, ఇప్పటివరకు రూ. 36వేల కోట్లు అందించామని తెలిపారు. సన్న వడ్ల బోనసకు రూ.4 వేల కోట్లు, ఉచిత విద్యుత్తుకు రూ. 30 వేల కోట్లు, రైతు బీమాకు రూ. 3,500 కోట్లు కేటాయించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేసిందని స్పష్టం చేశారు. గృహజ్యోతి కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ. 500కే ఎల్పీజీ సిలిండర్, 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం జారీచేసిందన్నారు. యువతకు ఉపాధి, విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ 70 వేలకు పైగా ప్రభుత్వ నియామకాలు పూర్తి చేశారని పేర్కొన్నారు. బీసీ కులగణన చేపట్టి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం విజయవంతంగా 1,000 రోజులు పూర్తి చేసుకున్నదన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకన్న యాదవ్, సీనియర్ నాయకులు మేకల కుమార్, గుండాల నరసయ్య, గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, కందాడి అచ్చిరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, జక్కా మహబూబ్ రెడ్డి, చెవిటి సధాకర్, నల్లమాస సమ్మయ్య, రామ్ రెడ్డి, సురేందర్ రాజు, వెంకటాచారి, దొంగరి శంకర్, రాజేష్ యాదవ్, సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, బానోత్ శీను, బానోత్ బిక్షపతి, బంగారు రమేష్, జాటోత్ రాం లాల్, మాధవరెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు సోమిరెడ్డి, దేవేందర్ రాజు, వెలుగు మహేశ్వరి, అనిత, అశోక్ రెడ్డి, దీకొండ శ్రీను, అనిల్, రాంబాబు, అజ్మీర రమేష్, జగన్, అరవింద్, శ్రీనివాస్, వెంకన్న, ఎర్రం రాజు పాల్గొన్నారు.

# ట్రినిటీ హైస్కూల్ కిడ్‌జోన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- శ్రీకృష్ణుడు చూపిన ధర్మమార్గంలో విద్యార్థులు నడవాలి: ప్రిన్సిపాల్ మంజుల**

తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 3: చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్ కిడ్‌జోన్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి, విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నికృష్ణుల చేత ఉట్టి కొట్టించే కార్యక్రమం నిర్వహించగా, గోపికల వేషధారణలో చిన్నారులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ బుజ్జిని మంజుల మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవిత చరిత్ర, ఆయన చేసిన ధర్మబోధనలను విద్యార్థులకు వివరించారు. చిన్నతనంలో శ్రీకృష్ణుడు వెన్న దొంగిలిస్తూ చిలిపి చేష్టలు చేసినప్పటికీ, లోకకల్యాణం కోసం గోవర్ధనగిరిని తన చిటికెన వేలితో ఎత్తి ప్రజలను కాపాడారని తెలిపారు. కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణుడు ధర్మం వైపు నిలిచి ధర్మాన్ని గెలిపించారని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా శ్రీకృష్ణుడి బోధనలను ఆదర్శంగా తీసుకుని నిజాయితీ, ధర్మం, మంచితనం తో ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు స్వరూప, భార్గవి, ఉపాధ్యాయులు మౌనిక, జ్యోతి, అరుణ, స్వరూప,



భాగ్యలక్ష్మి, శ్వేత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి

**గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి పొంగలేటి**



తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి/కూసుమంచి, మండలం ,సెప్టెంబర్- 3: గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండున్నర ఏళ్లలో కేశవాపురం గ్రామానికి రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇందులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ. 3.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు ఎలక్ట్రికల్ లైన్లు, అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేశామన్నారు. పేద మహిళలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. మూడో విడత, నాల్గో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత రెండున్నర ఏళ్లలో రైతు రుణమాఫీ, రైతు భరోసాతో కలిపి మొత్తం రూ. 1,76,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు భరోసానిస్తూ ఇప్పటివరకు 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మరో 11,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకం కింద రూ. 67,000 కోట్లు విడుదల చేశామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అక్కడక్కడా ఉన్న యురియా కొరత సమస్యను ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు మమత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**- ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్- 3:** స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్లో మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన యువత ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో పీఎస్ఆర్ ట్రస్ట్, రైట్ చాయిస్ అకాడమీ ల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబాల్లో కనిపించే ఆనందం, వారు చూపే కృతజ్ఞత వర్ణించలేనిదని పేర్కొన్నారు. గతంలో సెలెక్ట్ అయిన అభ్యర్థులతో కలిసి భోజనం చేసిన క్షణాలు తన జీవితంలో అత్యంత మధురమైన జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించిన తర్వాత, మీ వద్దకు సహాయం కోసం వచ్చే పేదలను, బాధితులను మనుషుల్లా గౌరవించి, ప్రేమ ఆప్యాయతలతో న్యాయం చేయాలన్నారు. కష్టపడకుండా ఏదీ రాదని, ఒకవేళ అయాచితంగా లభించినా అది శాశ్వతంగా నిలవదని మంత్రి అన్నారు. మన సొంత కష్టంతో సాధించిన విజయమే మనకు నిజమైన తృప్తిని, శాశ్వత స్థానాన్ని ఇస్తుందని తెలిపారు. అధికారాలు, పదవులు శాశ్వతం కావని, జీవితంలో పదవులు, డబ్బు ఎప్పుడూ ఒకేలా ఉండవని, జీవితం ఒడుదుడుకులతో కూడుకున్నదన్నారు. ఉచిత శిక్షణకు సుమారు 2,200 నుండి 2,300 మంది నమోదు చేసుకున్నారని, అందులో 1,500 మంది రోజూ క్రమం తప్పకుండా వచ్చే వారుంటారని, అభ్యర్థులందరికీ మంచి ఫ్యాకల్టీతో పాఠాలు, నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. రాబోయే 60 రోజుల కాలాన్ని అభ్యర్థులు క్రమశిక్షణతో ఉపయోగించుకుని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆకాంక్షిస్తూ, అందరికీ ఆల్ ది బెస్ట్" అని మంత్రి ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో అనుకున్న లక్ష్యాలను, పోటీ పరీక్షల్లో విజయం సాధించడంలో సబ్జెక్ట్ పరిజ్ఞానంతో పాటు సరైన మానసిక దృక్పథం అత్యంత కీలకమైనదని అన్నారు. విద్యార్థుల విజయంలో 90% పాత్ర వారి మైండ్ సెట్‌పైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. సబ్జెక్టు నేర్పించడానికి నిపుణులు, పుస్తకాలు, టెస్ట్ సిరీస్‌లు అందుబాటులో ఉంటాయని, కానీ మనసులో గెలుపుపై నమ్మకం పెంచుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మనం అనుకున్న కలను సాధించి గమ్యాన్ని చేరుకోవడానికి రెండు కీలక గుణాలు అవసరం. ఆత్మవిశ్వాసం, పట్టుదల అవసరమని అన్నారు. నాకు ఇంగ్లీష్ రాదు, తెలుగు మీడియంలో చదివాను, పేదరికంలో పుట్టాను వంటి ఆలోచనలను పక్కన పెట్టాలన్నారు. పుట్టుకతో ఎవరికీ ఏ విద్య రాదని, సమయం కేటాయించి నేర్చుకుంటే ఏదైనా సాధించవచ్చు అనే నమ్మకం మనపై మనకు ఉండాలని కలెక్టర్ తెలిపారు. చదువుకునే క్రమంలో నిద్రపోవడం, ఆర్థిక సమస్యలు, పరిసరాల ప్రభావాలు వంటి అనేక అడ్డంకులు వస్తాయన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనుకున్న లక్ష్యం పూర్తయ్యే వరకు ఆగకుండా ముందుకు సాగడమే నిజమైన పట్టుదల అని, ఈ రెండింటినీ అలవర్చుకొని ఉపాధ్యాయులు చెప్పే సలహాలను పాటిస్తూ, రాబోయే పరీక్షల్లో విద్యార్థులందరూ అద్భుత విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డీసీపీ రామానుజం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పొకబతిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో ఘన విజయం

**• భారీ మెజారిటీతో గెలుపొందిన**

**డాక్టర్ రావుల మాధవరెడ్డికి చౌటుప్పల్‌లో ఘన సన్మానం**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 3:** ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి చౌటుప్పల్‌కు వచ్చిన సందర్భంగా పలువురు నాయకులు, ప్రముఖులు చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రావుల మాధవరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహగౌడ్, రాజీవ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి నల్ల నరసింహ, శ్రీ సీతారామచంద్రస్వామి ధర్మకర్త ఆవుల యేసు, పెద్దలు ఉదరి యాదయ్య, కోసనం రాంరెడ్డి, అన్నవోని గోవిందు, దొనకొండ కృష్ణ, నలపరాజు లింగయ్య, గుండ్ల లక్ష్మయ్య, ఊదరి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. హామీలు అమలు చేసేది ఎప్పుడు?

**- ఢిల్లీ మాధవ రెడ్డి బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్ మండలం**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 2:** ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ రూ. 4,000 పింఛన్? ఎక్కడ రూ. 500 గ్యాస్? ఎక్కడ మహిళలకు రూ. 2,500? ఎక్కడ 2 లక్షల ఉద్యోగాలు? ఎక్కడ తులం బంగారం? ఎక్కడ విద్యా భరోసా? ఎక్కడ ఆటో డ్రైవర్లకు రూ. 12,000? ఎక్కడ ఎస్సీలకు అంబేద్కర్ అభయహస్తం కింద రూ. 12 లక్షలు? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి దాదాపుగా 1000 రోజులు దాటుతుంది ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేసి, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, ఎస్సీ వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున నిలదీస్తామని హెచ్చరించారు.

# జల్లేపల్లి గ్రామంలో, పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత, పాఠశాలలో ఘనంగా మాక్ అసెంబ్లీ



**తొలి అక్షర/ఖమ్మం , జిల్లా ప్రతినిధి, తిరుమలాయ పాలెం సెప్టెంబర్ 3 :** బాధ్యతాయు తమైన పౌరులుగా ఎదిగేందుకు విద్యార్థులకు అవగాహనతిరుమలాయపాలెం:మండల పరిధిలోని పీఎం శ్రీ జల్లెపల్లి పాఠశాలలో విద్యార్థుల అవగాహన కొరకు సాంఘిక శాస్త్ర (సోషల్) ఉపాధ్యాయులు సిహెచ్. పుల్లయ్య, యమ్ . సురేష్ ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారా రాజేష్ గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితో పాటు సాంఘిక శాస్త్ర ఫోరం ప్రతినిధులు మరియు స్థానిక మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మాక్ అసెంబ్లీలో విద్యార్థులు వివిధ పాత్రల్లో జీవించారు. కొందరు ముఖ్యమంత్రిగా, మరికొందరు మంత్రులుగా, స్పీకర్ గా, ప్రతిపక్ష నాయకులుగా బాధ్యతలు స్వీకరించి అచ్చం నిజమైన అసెంబ్లీని తలపించేలా సభను నడిపించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిణామాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు (స్కీమ్స్) మరియు ఇతర సామాజిక అంశాలపై ప్రతిపక్ష పాత్రధారులు అధికార పక్షాన్ని నిలదీశారు. దీనికి అధికార పక్ష మంత్రుల పాత్రల్లోని విద్యార్థులు అంతే బాధ్యతాయుతంగా సమాధానాలు ఇస్తూ సభను విజయవంతంగా నడిపించారు. ప్రధానోపాధ్యా యులు మరియు ఉపాధ్యాయుల స్పందన:ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ధారా రాజేష్ గారు మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. "సోషల్ సబ్జెక్టులో భాగమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరుపై విద్యార్థులకు ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. విద్యార్థులు భవిష్యత్తులో దేశ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు, సమాజం పట్ల అవగాహన పెంచుకునేందుకు ఇటువంటి ప్రయోగాత్మక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి" అని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను, వారి వాక్చాతుర్యాన్ని పాఠశాల సిబ్బంది, సాంఘిక శాస్త్ర ఫోరం సభ్యులు మరియు మీడియా వారు ఎంతగానో అభినందించారు. మాక్ అసెంబ్లీకార్యక్రమం లో భాగంగా స్పీకర్ గా 10ప్త్ర క్లాస్ విధార్థిని ప్రవల్లిక, ముఖ్యమంత్రి గా అశ్రీతప్రధాన ప్రతిపక్ష నాయకురాలు గా 10 ప్త్ర క్లాస్ విద్యార్థిని రాచకొండ అక్షిత, మరియు అకిరానంద, 7 ప్త్ర క్లాస్ కి చెందిన వెంకటేష్, మరియు యమ్ యల్ ఏ లు గా పలు తరుగతులకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు

# విజన్ కంపెనీ సహకారంతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన


**• తూర్పుగూడెం 8వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం • తంగేళ్ళ వెంకటేశం గ్రామ సర్పంచ్ • సుర్కంటి శ్రీధర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 2:** చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తూర్పుగూడెం గ్రామం చౌరస్తా వద్ద 8వ వార్డులో విజన్ కంపెనీ వారి సహకారంతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం, ఉపసర్పంచ్ సుర్కంటి శ్రీధర్ రెడ్డి, విజన్ కంపెనీ యాజమాన్యం, వార్డు సభ్యులు యాట వెంకటేశం, నెట్టు అంజయ్య, మానే రవికుమార్, గుండు శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి మచ్చ గిరి పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్ యాట యోగానందం, మాజీ ఉపసర్పంచ్ బోరం ప్రకాష్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు పైళ్ల బాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మానే సాలయ్యతో పాటు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయితే వర్షపు నీరు, మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించి స్థానికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని గ్రామస్థులు తెలిపారు.

# అథ్లెటిక్స్‌లో విద్యార్థిని - జాతీయ స్థాయికి ఎంపిక

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 3:** ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన 12వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ. ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తోటకూరి శివానిసత్తా చాటింది. 1000 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీకి ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, వ్యాయామ విభాగం అధిపతి డాక్టర్ ఎం. రవీందర్ రావుతో పాటు అధ్యాపకులు శివానిని అభినందించారు. ఈ నెల 16 నుండి 18 వరకు పాండిచ్చేరిలోని ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఉప్పలంలో నిర్వహించే 37వ సౌత్ జోన్ జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో శివాని తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొననున్నదని వారు తెలిపారు.



# సెయింట్ థెరిస్సా హైస్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**- సెయింట్ థెరిస్సా హై స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ చల్లా మమతయాకూబ్ రెడ్డి**





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో కన్నుల పండుగ గా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులచే ని ర్వహించబడిన సాంస్కృతిక కా ర్యక్రమాలు అ లరించాయి. విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికమ్మ వేషధారణలో కా ర్యక్రమాలను నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణుని వేషంలోని విద్యార్థులచే ఉట్టిని పగలగొట్టడం జరిగింది. పాఠశాలలోనే విద్యార్థి యొక్క సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని, పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ చల్లా మమత -యాకూబ్ రెడ్డి మాట్లాడడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులచే అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు నేటి భవిష్యత్తు, తరాలకి ఆచార సంప్రదాయాలను అందించే విధంగా కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులుయం, దేవేందర్,, కృపాకర్,సుధాకర్, శ్రీహరి, అనిత,శ్రావణి, రచన, పి కవిత, మౌనిక, మాధవి, టీ కవిత, పుష్పలత,స్వప్న, సబిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు చిన్నకొండూరు విద్యార్థిని ఎంపిక

**- అండర్17 బాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ చాటిన ఎం. ప్రణీత**



**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 3:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం. ప్రణీత రాష్ట్రస్థాయి అండర్17 బాలికల ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్‌బాల్ గర్ల్స్ జూనియర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నల్లగొండ జిల్లా చర్లపల్లిలో నిర్వహించిన అండర్17 బాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీల్లో ప్రణీత ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు నిజామాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్17 బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో ప్రణీత పాల్గొనే అవకాశం దక్కించుకుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రవికిరణ్, పి డి వి. కవిత గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేసి ప్రణీతను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు, మందోళ్లగూడెం గ్రామపంచాయతీకి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎం. ప్రణీతకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం దుర్మార్గం

**బీసీ మహిళా నాయకురాలికి జరిగిన అవమానాన్ని సహించేది లేదు**

**దోర్నాల గజేందర్. పద్మశాలి యువజన సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు**



తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 3: చౌటుప్పల్: బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా మంత్రి, పద్మశాలి ఆడపడుచు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి అర్ధాంతరంగా తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు దోర్నాల గజేందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును పద్మశాలి యువజన సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దోర్నాల గజేందర్ మాట్లాడుతూ.. బీసీ వర్గానికి చెందిన బలమైన మహిళా నాయకురాలికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించి ప్రోత్సహించాల్సింది పోయి, వివక్షతో బాధ్యతల నుంచి తప్పించడం బీసీ వర్గాలను, మహిళా లోకాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. ప్రజాక్షేత్రంలో పోరాడి గెలిచిన బీసీ ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వాల కనీస బాధ్యత అని అన్నారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన నిర్ణయం బీసీల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అధిష్ఠానం, ప్రభుత్వ పెద్దలు తక్షణమే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, కొండా సురేఖకు తిరిగి సముచిత గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు రెడ్డి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిపై విమర్శలు చేసినప్పుడు తీసుకోని చర్యలు, బీసీ మహిళా నాయకురాలి విషయంలో ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. బీసీల పట్ల వివక్ష చూపితే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు, బీసీ సమాజం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. కొండా సురేఖకు న్యాయం జరిగే వరకు బీసీ సంఘాలు, పద్మశాలి సమాజం ఐక్యంగా పోరాడుతాయని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని దోర్నాల గజేందర్ స్పష్టం చేశారు.

# ఎస్సారెస్పీ కాల్వకు నీటిని విడుదల చేయాలి

**1000 రోజుల కాంగ్రెస్ పాలనపై**

**2వ రోజు బగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు రైతులు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాకపోతే గద్దె దిగిపోండి**

**రైతులు గోస పడుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం**

**పెద్దవంగర మండలంలోని సబ్ కెనాల్ నుండి కిష్టు తండా వరకు రైతులతో కలిసి ఎండిపోయిన ఎస్ ఆర్ ఎస్ పి పేజ్ 2 కాలువ వెంబడి పాదయాత్ర కార్యక్రమం**

**నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్న**







తొలి అక్షరం/పెద్దవంగర, సెప్టెంబర్ 3: ఎస్సారెస్పీ కాలువ ద్వారా చెరువులకు సాగు నీరు అందించాలని, కండ్ల ముందే వందల ఎకరాలు సాగు చేయకుండా పొలాలను రైతులు పక్కన పెట్టిన, అలాగే వరి సాగు వేసిన వారికి సాగు నీరు అందక ఎండిపోతున్న కూడా ఈ ప్రభుత్వానికి సాగు నీరు విడుదల చేసి ఆదుకోవాలనే చిత్త శుద్ధి లేదని మండిపడ్డారు. కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలకు సాగు నీరు అందించాలని పెద్దవంగర మండలం సబ్ కెనాల్ నుండి కిష్టు తండా వరకు రైతులతో కలిసి ఎండిపోయిన ఎస్ ఆర్ ఎస్ పి పేజ్ 2 కాలువ వెంబడి పాద యాత్ర కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మాట్లాడుతూ: మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తున్నదని మండిపడ్డారు. వర్షాకాలంలో కాలువ వస్తుందనే ఆశతో రైతులు వరి నాట్లు వేశారని ఇప్పుడు నీరు రాకుంటే రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టం వాటిల్లితుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వరి నాట్లు వేసిన రైతుల పంటలు ఎండి పోయే పరిస్థితి నెలకొందన్నారు. అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న ప్రభుత్వం నీరు విడుదల చేయొద్దని తెలిపారు అని చెప్తున్నారు. రోజుకో సభ పేరు ప్రజల సొమ్ము గుల్ల చేసుడు తప్ప రైతులకు ఏమి చెయ్యాలో తెలియని వ్యక్తి సిఎం గా ఉండడం సిగ్గుచేటన్నారు. పంట కోసం పెట్టిన పెట్టుబడులు రైతులకు భారంగా మారాయని తెలిపారు. రైతుల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని, సాగునీరు అందించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. రైతు బంధు ఎగగొట్టి ఇప్పటికే ఈ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తుంది. యూరియా దొరకక, కరెంట్ కష్టాలతో ఇప్పటికే రైతులు ఆగం అతున్నారు. పంట రుణమాఫీ సరిగ్గా జరగక మోసపోయిన రైతులను మళ్ళీ రైతు భీమా ఎగగొట్టి మళ్ళీ రైతులను మోసం చేసే కుట్ర జరుగుతుంది పంటలకు నీళ్ళుస్తే పంటలు పండి కెసిఆర్ గారికి పేరు వస్తుంది అని పండిన పంటకు బోనస్ ఇయ్యాల్సివస్తుంది అని రైతుల పొట్ట కొట్టె ప్రయత్నం ఈ మోస పూరిత కాంగ్రెస్ చేస్తుంది. ఇప్పటికైె ఈ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను ఆదుకొక పోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి కుటుంబానికి భారం కాకూడదనే దృఢ సంకల్పంతో బాల్యవివాహాలు తగ్గాలని మేనిఫెస్టో లో పెట్టకున్న కుటుంబ పెద్దగా ఆలోచించి కల్యాణ లక్ష్మి పథకం పెట్టింది కెసిఆర్ గారైతేఎన్నికల వేల లక్ష తోపాటు తులం బంగారం అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఈ పథకం మే నిలిపి వేయాలని కుట్ర పన్నుతుంది. అందులో భాగంగానే హై కోర్ట్ లో కల్యాణ లక్ష్మి పథకం పై స్టే విధిస్తే 4 వారలైన కనీసం కౌంటర్ కూడాశ్రీ వేయలేని స్థితి లో ఈ ప్రభుత్వం ఉంది కల్యాణ లక్ష్మి పథకం అమలు అయితే కెసిఆర్ గారికే పేరు వస్తుంది మళ్ళీ మహిళలు తులం బంగారం అడుగుతున్నారు అని ఈ పథకంమే లేకుంటే బాగుంటుంది అని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన కుట్ర ఇది. కెసిఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను కొనసాగిస్తూ తులం బంగారం ఇవ్వకపోతే మహిళలే తన్ని తరుముతారు తస్మాత్ జాగ్రత్త అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పెద్దవంగర మండల నాయకులు, ఆయా గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు





మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం విద్యార్థులకు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఉట్లు కొట్టడం, ఆనంద తాండవం నృత్యాల తో అందరినీ ఆకట్టుకునే విధంగా వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉట్ల ఉత్సవంలో విద్యార్థులు అందరూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి, రషీద్, అలిం, ఉమారాణి , వినోద, పూనం, లావణ్య, ఆసియా, ఫారియా తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ మాలోత్ వెంకట్ పితృ వియోగం పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్య తండా గ్రామ సర్పంచ్ ని కలిసి పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, అజ్మీర మంగ్యా నాయక్ తండా గ్రామ సర్పంచ్ మాలోత్ వెంకట్ తండ్రి కీ. శే. మాజీ ఎంపీటీసీ మాలోతు రంజా నాయక్ అనారోగ్యం కారణంగాచనిపోయారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్ ను వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుమన్ నాయక్, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు తండా బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# శోభనాద్రిపురం పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 3: రామన్నపేట మండలం శోభనాద్రిపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అబ్బాయిలు శ్రీ కృష్ణుడి వేషధారణలో, అమ్మాయిలు గోపికల వేషధారణలో చూపరులను అలరించారు. గ్రామస్థులు, గృహిణులు మరియు తల్లిదండ్రులు గోపికలతో కలిసి దాండియా నృత్యంలో పాల్గొని పాఠశాల విద్యార్థులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సంస్కృతి సాంప్రదాయాలు మన పిల్లలకు నేర్పించినప్పుడే అవి మనుగడలో ఉంటాయి. మన దేశ సంస్కృతి చాలా సంపన్నమైనది, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు పెరుమాండ్ల కళావతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెద్ద కొర్పోల్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**

**- నెక్కొండ పి ఎ సి ఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి**





తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకొర్పోలు గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన నెక్కొండ ఏఎంసి చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ శ్రీపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ల ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో "స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పెద్ద కొర్పోల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై తెల్ల రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ తీసుకునే అవకాశం కలుగుతుందని, గతంలో వేలిముద్ర సరిగా రాకపోవడం, ఓటీపీ ఇబ్బందులు లను దృష్టిలో ఉంచుకొని ఈ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని, ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ దుకాణాలలో రేషన్ సరుకులు తీసుకోవచ్చని పేర్కొన్నారు., ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మన్, పెద్దకోర్పోల్ గ్రామ సర్పంచ్ మట్టే రేణుక, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెండె రవీందర్, పదాల రవికుమార్, బొడ్డుపల్లి యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు భీమన్న, మాజీ ఎంపీటీసీ జమండ్ల రాములు, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ స్ సెల్ కార్యదర్శి బిర్రు మదర్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పరిపాటి కొమురారెడ్డి, నాయకులు కన్న శంకర్ ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బిర్రు కమల్, వార్డు సభ్యులు అధికారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు**





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 03: షాద్‌నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ అలరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రఫత్ సుల్తానా మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జన్మదిన విశిష్టతను విద్యార్థులకు వివరించారు. దేవకీదేవికి శ్రీకృష్ణుడు ఎనిమిదో సంతానంగా జన్మించారని, శ్రావణ మాసంలోని కృష్ణ పక్ష అష్టమి తిథిన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని కృష్ణాష్టమిగా జరుపుకుంటామని తెలిపారు. శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతం, పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# గడ్డం నర్సయ్య పార్థివా దేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి

**• ఘటించిన చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత -అశోక్**

తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన గడ్డం నర్సయ్య అనారోగ్యం తో మరణించగా వారి పార్థివాదేహానికి పూల మాల వేసి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ బక్కి కవిత -అశోక్, ఉపసర్పంచ్ బుద్దె సంపత్, చంద్రుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, వార్డు సభ్యులు కొత్తూరి నవీన్, కొమ్ముల చిన్నారి, ప్రముఖ నేటిదాత్రి దినపత్రిక విలేకరి సంగని మధు, మాజీ వార్డు సభ్యులు మంకల కొమ్మలు, గ్రామ పార్టీ నాయకులు బియ్యపు రాజు, బాకీ పైడి, దాసరి సురేందర్, కంకణాల అజయ్, మంకల యాకయ్య, వారి పార్థివాదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# నీటి విడుదలకు షెడ్యూల్ విడుదల చేయకపోతే వేలాది మందితో పాదయాత్ర: కేటీఆర్

**సీఎం రేవంత్ రెడ్డి గురుదక్షిణ కింద ఏపీకి నీళ్లు తరలిస్తుండు**

**నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులకు నీళ్లు లేకుండా ఎండబెడుతుండు**

**ఉమ్మడి జిల్లాకు మంత్రులు ఏపీకి నీటిని తరలిస్తున్న సైలెన్స్ గా ఉన్నరు**

**ఎడమ కాలువ నీటి విడుదలపై షెడ్యూల్ విడుదల చేయకపోతే వేలాదిమంది రైతులతో పాదయాత్ర**

**బీఆర్ఎస్ బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**మిర్యాలగూడలో రైతు ధర్నా సక్సెస్**



**తొలి అక్షరం/మిర్యాలగూడ సెప్టెంబర్ 04:** నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 180 టీఎంసీల నీటి నిల్వలు ఉన్న ఎడమ కాలువ రైతాంగానికి నీటి విడుదల చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి గురువుకు గురుదక్షిణగా ఏపీ ప్రాంతానికి తెలంగాణకు దక్కవలసిన నీటిని అక్రమంగా తరలిస్తున్నారని...తక్షణమే నాగార్జునసాగర్ ఎడమ కాలువ రైతాంగానికి నీటి విడుదలపై షెడ్యూల్ ప్రకటించకపోతే కోదాడ నుంచి హాలియా వరకు స్వయంగా వేలాది మంది రైతులతో పాదయాత్ర చేపడతామని రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రభుత్వాన్ని, ఉమ్మడి జిల్లాకు చెందిన ఇరిగేషన్ మంత్రిని హెచ్చరించారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు ధర్నా, బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 180 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ ఎడమ ఆల్వా రైతాంగానికి సాగునీటిని విడుదల చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో శ్రీశైలం ప్రాజెక్టు 875 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడు సాగర్ కుడికాల్వకు నీటి విడుదలకు ముందే సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల చేసినట్లు గుర్తు చేసుకున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల రైతాంగం సంక్షోభంలో ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో నల్గొండ జిల్లా వరి సాగులో నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. పచ్చని మాగాణాలతో వరి సాగు, రైస్ ఉత్పత్తి ఎగుమతుల్లో ప్రసిద్ధి చెందిన మిర్యాలగూడ రైతులకు సాగునీరు అందించే పరిస్థితి లేదన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. **హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో రూ. 2 లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు, వారితో పాటు అన్ని పంటలకు బోనస్ ఇచ్చేల హామీలను ఇచ్చి విస్మరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 10 వేలు ఇస్తుంటే తాము ఎకరాకు రైతులకు, కౌలు రైతులకు రూ. 15 వేలు ఇస్తా మన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటు వేసినందుకు ఆయకట్టు రైతాంగమే ధర్నాకు దిగే పరిస్థితి దేశమంతా వదిలించుకున్న కాంగ్రెస్ దరిద్రాన్ని నల్గొండ రైతాంగం నెత్తిన పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి అవసరమైన సాగునీరు, ప్రాజెక్టుల నిర్మాణం ఇతర అంశాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీఠ వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులకు 180 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ నీటి విడుదల, ఎన్ని రోజులు పంటలకు సాగునీటిని విడుదల చేస్తాం అన్న విషయమై షెడ్యూల్ కూడా ప్రకటించలేని పరిస్థితికి చేర్చి ఆయకట్టు రైతాంగమే ధర్నాకు దిగే పరిస్థితి తెచ్చింద న్నారు. రైతులకు ఇచ్చిన హామీల వైఫల్యం పై రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. **ఆయకట్టు రైతాంగం కోసం పాదయాత్ర.** నాగార్జునసాగర్ ఎడమ కాలువ రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకొని నీటి షెడ్యూల్ విడుదల చేయని పక్షంలో కోదాడ నుంచి హాలియా వరకు స్వయంగా వేలాది మంది రైతులతో కలిసి పాదయాత్ర చేపడతామని కేటీఆర్ చెప్పారు. 2003లో సాగర్ రైతులకు ఇదే తరహా సమస్య వచ్చినప్పుడు నాడు కేసీఆర్ కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేపట్టి అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతుల సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామని చెప్పారు. జర్మనీ తరహాలో చదువుతోపాటు పని అనుభవం పొందే డ్యూయల్ ప్రోగ్రాములు అప్రెంటిషిప్ లు, ప్రాక్టీస్ స్కూల్స్ వంటి విధానాలపై ప్రభుత్వం ఫోకస్ చేయాలని సూచించారు. **కేటీఆర్‌కు ఘన స్వాగతం** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు ధర్నాకు విచ్చేసిన కేటీఆర్ కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. నల్గొండ నుంచి తిప్పర్తి, మాడుగులపల్లి వేములపల్లి మీదుగా పట్టణ శివారుకు చేరుకున్న కేటీఆర్ కు నార్కెట్ పల్లి అద్దంకి బైపాస్ నుంచి పట్టణంలోని ఎన్ఎస్పి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వరకు భారీ ర్యాలీతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, తిప్పన విజయసింహారెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# అలంకానిపేట- చిన్న కొర్పోల్ వయా పెద్ద కొర్పోల్ నూతన రోడ్డు పనుల పరిశీలన

**- అలంకానిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి శ్రవణ్ కుమార్ గౌడ్.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 3:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అలంకానిపేట నుండి చిన్న కొర్పోల్ వయా పెద్దకొర్పోల్ వరకు జరుగుతున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం జరుగుతున్న పనులను చూసి ఓర్వలేక కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 10 ఏండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో తట్టెడు మన్ను అటు పోసిన నాధుడు లేడు, అని అప్పుడు ఈ పనులు ఎందుకు చేయలేదని అని ప్రశ్నించారు. అటు వైపు వెళ్లే రైతుల ప్రజల భాదలు చూడలేక పెద్ద మనుసుతో నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి చొరవతో పనులు ప్రారంభం అయ్యాయని, కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నాలు ఎన్ని చేసినా, అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీల ప్రకారం బంధం వెనుక బాట ఎస్సీ సమాధుల వరకు చేపించడం జరిగింది. బీసీ కాలనిలో నల్లాల బావి కి ఓడలు పొయ్యడం, ఇలాంటి అభివృద్ధి పనులు చేయడం ప్రతిపక్షలకు మింగుడు పడటం లేదు. అని గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనాలో వాళ్లు చేసిన అభివృద్ధి ప్రజలకు అందించిన పథకాలు ఎన్ని అనే చర్చకు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కనీసం 3 సంవత్సరాల కాల వ్యవది లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి చేర్చకు సిద్దామ, అని ఇలాంటి చిల్లర రాజకీయాలు ఇప్పటికైనా మానుకోవాలని మాట్లాడడం జరిగింది. అలంకానిపేట, చిన్న కొర్పోల్ వయా పెద్దకొర్పోల్ రహదారి అభివృద్ధితో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుందని తెలిపారు. అభివృద్ధే లక్ష్యం.. ప్రజా సంక్షేమమే ధ్యేయం అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రావణ్ గౌడ్, ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ ఇడంపాక ప్రకాశం,వార్డు సభ్యులు చీకటి వెంకన్న,ఆకుల ఉప్పలయ్య,మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్ ఎడ్ల సురేందర్, బిసి సెల్ అధ్యక్షులు కోలా నరేష్, మాజీ ఎంపిటిసి మాదాసు పద్మ,రామ్మూర్తి,రామాలయ చైర్మన్ గుంటుక కొండల్, యూత్ నాయకులు ఎడ్ల సందీప్ ఆకుల సారంగం,మాదాసు రమేష్ కోరుకొండ సోమయ్య,జల్లే యాకయ్య,మంగిశెట్టి ఐలయ్య,గుంటుక కుమారస్వామి, జల్లే శ్రీధర్ చీకటి వెంకన్న,తదితరులు పాల్గొనడం జరిగింది.

---

# బిసి మంత్రిని బర్తరఫ్ చేయడం అన్యాయం

**గతంలో బీసీ,ఎస్సీ మంత్రులను బర్తరప్ చేసిన కెసిఆర్ ఏం సాధించాడు ?**

**కాంగ్రెస్ నిరంకుశ చర్యలను మానుకొని ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలి**

**వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** బీసీ మంత్రి అయిన కొండ సురేఖను భర్తరఫ్ చేయడం చాలా అన్యాయమని,నిరంకుశంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ చేసిన అతిపెద్ద తప్పిదమని, గతంలో బీసీ ఎస్సీ మంత్రులను బర్తరఫ్ చేసిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఏ విధంగా గుణపాఠం చెప్పారో కాంగ్రెస్ పార్టీ ఆలోచించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.గత పది సంవత్సరాల పరిపాలనలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఇదేవిధంగా నిరంకుశంగా వ్యవహరించి దళిత సామాజిక వర్గానికి చెందిన తాటికొండ రాజయ్యను,బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈటల రాజేందర్ ను భర్తరఫ్ చేసి చేతులు కాల్చుకొని ప్రతిపక్షానికి పరిమితం కావలసిన దుస్థితి ఏర్పడిందన్నారు.కాంగ్రెస్ పార్టీ కూడా వెనుక ముందు ఏమీ ఆలోచించకుండా ఇదే ధోరణితో బీసీ మహిళ మంత్రిని మెడబెట్టి గెంటివేయడం చాలా అవమానకరమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసుకొని బీసీ మంత్రిపై చేసిన బర్తరఫ్ ను ఉపసంహరించుకోవాలని,బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ అధిష్టానం కూడా బీసీలను గౌరవించే సాంప్రదాయాలను కొనసాగించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వద్ల కొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు.కొండ సురేఖ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతారని ఆయన తెలిపారు.

---

# మాటలు నమ్మరని కాగితాలతో దగా చేసిన దుద్దిళ్ల...

**హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సర్కార్**

**అన్నం పెట్టినోళ్లపైనే కేసులు పెట్టించిన ఘనుడు దుద్దిళ్ల**

**పథకాలు ఆపి ఇక్కడ దోపిడి చేసి ఢిల్లీకి కప్పం**

**కేసీఆర్ వస్తనే సబ్బండ వర్గాలకు మేలు:**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మోసపూరిత మాటలు ప్రజలు నమ్మరని కాగితాలతో దగా చేసిన ఘనుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల విఫల పాలనలో వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని నిరసిస్తూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా రైతులతో కలిసి ఎడ్ల బండ్ల ర్యాలీ నిర్వహించి వ్యవసాయ రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అధికారం కోసం అనేక మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వత ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు.మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మానీపెస్టో రాసి అనేక అంశాలను పొందుపర్చి ఒక్క పథకాన్ని అమలు చేయకుండా మంథని ప్రజలతో పాటు యావత్తు రాష్ట్ర ప్రజలను మోసం చేసిండని దుయ్యబట్టారు.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పిన దుద్దిళ్ల వేయి రోజులైనా తాను రాసిన మానీఫెస్టోలో ఒక్క పథకాన్ని అమలు చేయలేదన్నారు.ప్రభుత్వం పత్రిక ప్రకటనలకు కేటాయించే డబ్బులను ప్రజలకు కేటాయిస్తే నాలుగు వేల పింఛన్ వచ్చేదని,అందాల పోటీల్లో పెట్టిన బంగారం మన అక్కా చెల్లెల పిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చేవారని ఆయన అన్నారు.అలా చేయకుండా దోపిడి కోసమే సమయం కేటాయిస్తూ చేసిన దోపిడిని ఢిల్లీకి కప్పం కడుతున్నారని,రాహుల్ గాంధీకి సంచులు ముట్టజెప్తూ మన డబ్బంతా ఢిల్లీకి చేరవేస్తున్నారని అన్నారు.రైతులు,ప్రజలను అప్రమత్తం చేస్తే ఢిల్లీకి పంపే డబ్బులను ఇక్కడి ప్రజలకు కేటాయించి మేలు చేస్తారని బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.చదువుకున్న మేధావినని,తండ్రిని తనను చూసి ఓటు వేయమన్న దుద్దిళ్ల శ్రీధర్‌ది ముఖమంతా తెల్లగుంటే హృదయమంతా చీకటి ఉంటదని మానీఫెస్టో ద్వారా చూపించాడని ఆయన ఎద్దేవా చేశారు.రాసిన మానీఫెస్టో,చేసిన డిక్లరేషన్‌లనే అడుగుతున్నామని వీటన్నింటికి దుద్దిళ్లసమాధానం చెప్పాలన్నారు.తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక పోయారని,రైతు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు ఇచ్చి మరీ మోసం చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రెండులక్షల రుణమాఫీ,ఇందిరమ్మ భరోసా అమలు చేస్తమని ఇప్పటికి ఎంత మందికి రుణమాఫీ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి రూ15వేలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు.ఒక్కటి కాదు రెండు కాదు అనేక హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు..అభివృద్ధి సాధించాలంటే రైతుతోనే సాధ్యమైతదని ఆనాడు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రాగానే అనేక పథకాలు మొదలు పెట్టి రైతుబంధు,24గంటల కరెంటు, ఎరువులు ఇచ్చిన చరిత్ర కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతులు చైతన్యవంతులై కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాల్సిన అవసరం ఉందని,అప్పులు ఉన్నయి సంపద సృష్టిస్తం పథకాలు అమలు చేస్తమని చెప్పిన దుద్దిళ్ల ఎలా మోసం చేస్తున్నాడో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనపై అన్ని వర్గాలు విసుగు చెందాయని,మళ్లీ కేసీఆర్ వస్తేనే సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని ఆకాంక్షిస్తున్నారని,రాబోయే కాలం బీఆర్ఎస్ పార్టీదేనని అందరికి అర్థం అయిందన్నారు.ప్రజల పక్షాన పోరాటం చేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం మండల కేంద్రంలో భీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ను ప్రారంభించారు.



# ఘనంగా డీసీసీ భవన్ ఎదుట 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు

**వెయ్యి రోజుల ప్రజాపాలనలో వరంగల్ పశ్చిమ అభివృద్ధికి కొత్త దిశ..**

**గత పదేళ్లలో జరగని అభివృద్ధిని రెండున్నరేళ్లలో కళ్లముందు చూపించాం-ఎమ్మెల్యే నాయిని...**

**భానసంచా పేల్చి,స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్న ఎమ్మెల్యే నాయిని,డీసీసీ అధ్యక్షులు..**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టీపీసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుని వేడుకలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...గత పదేళ్లలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే ప్రజల కళ్లముందు నిలబెట్టిందని అన్నారు.గత పాలనకు,ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు ఉన్న స్పష్టమైన వ్యత్యాసాన్ని ప్రజలు స్వయంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని,వెయ్యి రోజుల కాలంలో అనేక కీలక ప్రాజెక్టులు,అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే తెలిపారు.వరంగల్ విమానాశ్రయం,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,మాస్టర్ ప్లాన్,కాలేజీలు,కలెక్టరేట్,పాలిటెక్నిక్ కళాశాల,ఐటీఐ కళాశాల అభివృద్ధి-బల్దియా పరిధిలోని ప్రధాన రహదారులు తదితర అభివృద్ధి పనులు వరంగల్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని చెప్పారు.గతంలో కేవలం శిలాఫలకాలు వేసి,కొబ్బరికాయలు కొట్టి,ప్రారంభోత్సవాల పేరుతో హడావుడి చేయడం తప్ప ప్రజలకు కనిపించే స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే విమర్శించారు."మేము శిలాఫలకాల కోసం కాదు.. కళ్లముందు కనిపించే అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం" అని స్పష్టం చేశారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ అభివృద్ధికి అవసరమైన నిధులను తీసుకురావడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు.వరంగల్ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.మేం సముద్రాన్ని తీసుకొస్తామని చెప్పలేదు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం.డబుల్ బెడ్రూం ఇళ్లలో కుర్చీబెట్టి వైఫై ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టలేదు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు,అభివృద్ధి,సంక్షేమంపై దృష్టి పెట్టాం అని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గత పాలనలో చేసిన అభివృద్ధి,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ చేశారు.గత పదేళ్లలో వరంగల్ జిల్లాకు ఎన్ని నిధులు తీసుకొచ్చారు?కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండున్నరేళ్లలో ఎన్ని నిధులు తీసుకొచ్చింది? ఆ లెక్కలు ప్రజల ముందుంచితే చాలు అని అన్నారు.విమర్శలు,ధర్నాలు, ఆందోళనలతో రాజకీయ హైప్ సృష్టించడం సులభమే కానీ,తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపించే ధైర్యం తమకు ఉందని చెప్పారు.అభివృద్ధి పనుల్లో ఇంకా చేయాల్సినవి ఉన్నాయని,మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలు తమ పాలనలో జరిగిన అభివృద్ధిని చూపించకుండా,ప్రభుత్వం చేస్తున్న పనుల్లో ఇంకా పూర్తికాని కొద్దిపాటి అంశాలనే పదేపదే ప్రస్తావిస్తున్నాయని విమర్శించారు.మేము చేసిన 80 శాతం పనులను చూపించే ధైర్యం వారికి లేదు.చేయాల్సి ఉన్న మిగిలిన 20 శాతం పనుల గురించే మాట్లాడుతున్నారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నీతి,నిజాయితీ,పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రజల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తుందని,ప్రజల సమస్యలపై పోరాడే స్వేచ్ఛను కల్పిస్తున్నామని అన్నారు.వరంగల్ జిల్లా ప్రజలే గత పాలనకు,ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసానికి ప్రత్యక్ష సాక్షులని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గతంలో ఏం జరిగింది.నేడు ఏం జరుగుతోంది అనేది మేము చెప్పాల్సిన అవసరం లేదు.అభివృద్ధిని మీ కళ్లముందే చూపిస్తున్నాం.ప్రజలే దీనికి సాక్షులు అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మాజీ కార్పొరేటర్ లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నియోజకవర్గ ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుడా చైర్‌పర్సన్‌గా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గుండు సుధారాణి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** బీసీ మహిళలకు అత్యున్నత పదవులు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అని,తనను కుడా చైర్‌పర్సన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గుండు సుధారాణి హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.బీసీల పక్షపాతిగా,మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ మహిళలకు అత్యంత కీలకమైన,ప్రధానమైన పదవులు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆమె పేర్కొన్నారు.బీసీ మహిళలకు ఇంతటి ప్రాధాన్యత కలిగిన పదవులు అందించడం కేవలం పదవుల కల్పన మాత్రమే కాదని,బీసీ వర్గాలపై ముఖ్యమంత్రి కి ఉన్న నమ్మకానికి,మహిళల సామర్థ్యంపై ఆయనకున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.ఈ నిర్ణయం రాష్ట్రంలోని బీసీ మహిళల్లో నూతన ఆత్మవిశ్వాసాన్ని,భవిష్యత్తుపై భరోసాను కలిగించిందని తెలిపారు.బీసీ మహిళలు కూడా నాయకత్వం వహించగలరు,నిర్ణయాలు తీసుకోగలరు,సమాజానికి మార్గనిర్దేశం చేయగలరు అనే బలమైన సందేశాన్ని ముఖ్యమంత్రి ఇచ్చారని అన్నారు.తనపై నమ్మకం ఉంచి చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా,బీసీల అభ్యున్నతికి,మహిళా సాధికారతకు చిత్తశుద్ధితో పనిచేస్తానని గుండు సుధారాణి తెలిపారు.బీసీల సంక్షేమం,మహిళల సాధికారత కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నా నియామకానికి సహకరించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధినాయకులు సోనియాగాంధీ, లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంకగాంధీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,మాజీ కూడా చైర్మన్ హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి,వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్,వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నేతలు,నాయకులకు,కార్యకర్తలందరికీ గుండు సుధారాణి ధన్యవాదాలు తెలియజేశారు.

## జాతీయ కరాటే పోటీలకు ఇండియన్ హెడ్స్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

- కరాటేలో సత్తా.. జాతీయ స్థాయి పోటీలకు హరీష్, రిత్విక



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 03:** యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ (YBKCI) ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థి హరీష్, రిత్విక రెడ్డి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. మహారాష్ట్రలోని ముంబై మిహిర్ సేన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సెప్టెంబర్ 6న నిర్వహించనున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు హరీష్ ఎంపికయ్యాడు. అదేరోజు కర్నూలులో నిర్వహించే జాతీయ స్థాయి కరాటే పోటీలకు రిత్విక రెడ్డి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విశ్వేశ్వర్, ప్రిన్సిపాల్ సునీత విద్యార్థులను అభినందించారు. కరాటే కోచ్ సాయినాథ్ కూడా అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం సాధన చేస్తే క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వారు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా మద్యం నిషేధించాలి

**మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మహిళలు పోరాడాలి ...**

**చౌటపల్లి విజయ మాదిగ కోర్ కమిటీ చైర్మన్**

**నంబూరి తబిత మాదిగ మహిళా సమైక్య జాతీయ అధ్యక్షురాలు**

**జేపీ లత మాదిగ మహాజన మహిళా మండలి జాతీయ అధ్యక్షురాలు**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్రంలో సంపూర్ణంగా మద్యపాన నిషేధం పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాదిగ మహిళ,మహాజన మహిళా జాతీయ కోర్ కమిటీ చైర్మన్ చౌటపల్లి విజయ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హనుమకొండ జిల్లా వడ్డేపల్లి లోని పల్ల రవీందర్ రెడ్డి ఎలక్ట్రిసిటీ భవన్లో జరిగిన మాదిగ మహిళా సమైక్య మరియు మహాజన మహిళా మండలి ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సులో పాల్గొన్న ముఖ్య అతిథులు చౌటపల్లి విజయ మాదిగ మాదిగ మహిళ సమైక్య జాతీయ అధ్యక్షురాలు నంబూరి తబిత మాదిగ,మహాజన మహిళా మండలి జాతీయ అధ్యక్షురాలు జేపీ లత మాదిగలు మాట్లాడుతూ ... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం తెలంగాణ జిల్లాలో మాదిగ మహిళ సమైక్య,మహాజన మహిళా మండలి నూతన జిల్లా కమిటీల నిర్మాణం చేపడుతున్నామని దానిలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళ సదస్సు నిర్వహించామని తెలిపారు.మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ,అగ్రవర్ణ పేదల మహిళ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి నూతన కమిటీ నిర్మాణం చేయడానికి మహిళా సభలు ఉమ్మడి జిల్లాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని మహాజన సోషలిస్ట్ పార్టీనీ బలోపితం చేయడం కోసం మహిళల ఆత్మగౌరవం హక్కులు కాపాడుకోవడం కోసం మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడం భద్రత కోసం మహాజన సోషలిస్టు పార్టీ బలోపేతం చేయడం మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలు అరి కట్టడం కోసం లింగ వివక్షత మరియు అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం పద్మశ్రీ నాయకత్వంలో మహిళల్ని చైతన్యవంతులుగ తీర్చిదిద్దడం కోసం మాదిగ మహిళా సమాఖ్య మహాజన మహిళా మండలి పోరాడుతుందని తెలిపారు.ఈ రాష్ట్రంలో మహిళల హక్కుల కోసం పోరాడే ఏకైక నాయకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అని అన్నారు.రాష్ట్రంలో సంపూర్ణంగా మద్యపానం నిషేధించడానికి ప్రభుత్వం పైన ఉద్యమించడానికి మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు అక్టోబర్ 2 న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళల భారీ ప్రదర్శన హైదరాబాదులో ఉంటుంది గనుక భారీ సంఖ్యలో వివిధ జిల్లాల నుంచి మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మాదిగ మహిళ సమైక్య రాష్ట్ర అధ్యక్షు రాలు పెద్ద గీత మాదిగ,మహాజన మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలు మహమ్మద్ రజియా,మంద అనిత మాదిగ,ఇనుగాల సుహాసిని మాదిగ,తిప్పారపు బేబీ మాదిగ,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల ప్రజా పాలనలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 3:** నెల్లికుదురు స్థానిక కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ ప్రజా పాలన వెయ్యి రోజుల పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు కాంగ్రెస్ కార్యకర్తలు చేసుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నాయని చెప్పడం జరిగింది. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అనుసరిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ లేనిపో ని ఆరోపణలు చేస్తుంది అని చెప్పడం జరిగింది. గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు కార్యకర్తలు పాల్గొని వెయ్యి రోజుల ప్రజాపాలనలో సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, సత్యపాల్ రెడ్డి, గొల్లపల్లి ప్రభాకర్, బాలాజీ నాయక్, ఆకుతోట సతీష్, రావుల సతీష్, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, శ్రీపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కోతుల బెడద నుండి మన గ్రామాన్ని కాపాడుకుందాం!

**• ప్రియమైన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి**

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 3:** మన గ్రామంలో గత కొంతకాలంగా కోతుల బెడద తీవ్రంగా ఉంది.- పంటలను నాశనం చేయడం- ఇళ్లపైకి వచ్చి కూరగాయలు, బట్టలు ఎత్తుకెళ్లడం- చిన్న పిల్లలు, వృద్ధులపై దాడి చేయడం- స్కూలుకు వెళ్లే పిల్లలను భయభ్రాంతులకు గురిచేయడంరోజురోజుకూ ఇది తీవ్ర సమస్యగా మారుతోంది. **మనం చేయాల్సిన జాగ్రత్తలు**. ఇంటి బయట ఆహార పదార్థాలు, చెత్తను ఉంచవద్దు. కోతులకు ఆహారం పెట్టి ప్రోత్సహించవద్దు.. చిన్న పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దు. కోతులు గుంపుగా వస్తే వాటిని రెచ్చగొట్టవద్దు, వెంటనే అందరినీ అప్రమత్తం చేయండి.గ్రామ పంచాయతీ మరియు అటవీ శాఖ అధికారులకు మా విన్నపంవెంటనే స్పందించి కోతులను పట్టుకుని అడవిలో వదిలే చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

# రేషన్ మాదే.. స్మార్ట్ కార్డులూ మావే: ఎమ్మెల్యే శంకర్

**లింగారెడ్డిగూడలో స్మార్ట్ కార్డుల పంపిణీ**

**పార్టీలకు అతీతంగా శంకర్ నర్సింహులు పరస్పర ప్రశంసలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్03:** ఒకప్పుడు నిరుపేదల కడుపు నింపేందుకు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో మరో ముందడుగు వేసిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ హయాంలో రూ.2కే కిలో బియ్యం పథకంతో ఈ వ్యవస్థ మరింత విస్తరించిందన్నారు. తనకు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుకు ఫామ్‌హౌస్‌లు లేవని, కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ఉన్నాయని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వారు ఇప్పుడు వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రశ్నలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం చేసే మంచి పనులను అభినందించాలని, తప్పులుంటే ప్రశ్నించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్, బక్కని నర్సింహులు ఒకరినొకరు ప్రశంసించుకోవడం ఆసక్తికరంగా మారింది. కార్యక్రమంలో ఎమ్మార్వో నాగయ్య, పీఏసీఎస్ చైర్మన్ చల్లా శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 10న చలో హైదరాబాద్

**• జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డా. రామారావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** సెప్టెంబరు 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి (టిజిఈ జేఏసీ) రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డాక్టర్ రామారావు పిలుపునిచ్చారు. కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ (ఐడిఓసి) ఆవరణలో గురువారం (టిజిఈ జేఏసీ) ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ..రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్నారు.అనంతరం కన్వీనర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ..ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 10న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాలుగో తరగతి సిబ్బంది, కార్మికులు, పెన్షనర్లు ఐక్యంగా ముందుకు వచ్చి నిరసనను గళమెత్తాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ ఎం. శ్రీను, కో-చైర్మన్లు గోపాల్, రమేష్, డేవిడ్, గోపాల్‌జీ, శాంతిశ్రీ, వైస్ చైర్మన్లు నూతనకంటి వెంకట్, సైదమ్మ, రాకేష్, జమ కుశాల్, మల్లారెడ్డి, రంగయ్య, వెంకటస్వామి, పరమేష్, మహేష్, సంతోష్, ప్రమీల, రాణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**హామీలు కొండంత.. అమలు శూన్యం**

**పంటలకు బోనస్ లేదు.. గిట్టుబాటు ధర లేదు.. రైతన్నకు మిగిలింది కన్నీరే**

**సంక్షోభంలో వ్యవసాయ రంగం...**

**రైతులకు అండగా బీఆర్ఎస్: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**కాంగ్రెస్ 1000 రోజుల విధ్వంస పాలనపై బీఆర్ఎస్ చార్జ్‌షీట్**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 03:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని, ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నదాతలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కొందుర్గ్ మండల కేంద్రంలోని జి.ఎం. పటేల్ గార్డెన్‌లో ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వ్యవసాయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ నాయకులు వివరించారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. రైతులకు రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రూ. 2 లక్షల రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. రూ. 50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆ హామీని కూడా నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అందిన రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు కనీసం పది గంటల పాటు కూడా నిరంతర విద్యుత్ అందని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని బోగస్‌గా మార్చిందని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. మద్దతు ధర కోసం రైతులు ఎదురుచూస్తుంటే, పంటల కొనుగోలు కేంద్రాల విషయంలో కూడా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. వర్షాలు, తుఫాన్లు, ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులకు సకాలంలో పంటల బీమా పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో రైతులకు ఒరిగిందేమీ లేదని.. హామీలు మాత్రం కొండంత, అమలు మాత్రం శూన్యమని విమర్శించారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పటికీ రాజీపడదని, అన్నదాతలకు అండగా నిలిచి వారి హక్కుల కోసం ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రైతు ప్రయోజనాలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల, గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

**- అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలి**

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్3:** గణేష్ ఉత్సవాలను జిల్లాలో శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు.గురువారం కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) సమావేశ మందిరంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి,డీసీపీలు,ఆర్డీఓలు,మున్సిపల్ కమిషనర్లు,పోలీస్ అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి ఈ సమీక్ష చేపట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 14 నుంచి 24 వరకు జరిగే ఉత్సవాల్లో మండపాల నిర్వాహకులు భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.శోభాయాత్ర మార్గాల్లో గుంతలను పూడ్చడంతో పాటు,నిమజ్జన ప్రాంతాల వద్ద క్రేన్లు, బారికేడింగ్, వెలుగులు, మొబైల్ టాయిలెట్లను ముందస్తుగా సిద్ధం చేయాలని ఆదేశించారు.విద్యుత్ తీగలు వేలాడకుండా, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.నిమజ్జన స్థలాల వద్ద అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు, కంట్రోల్ రూమ్‌లతో పాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి,ఉత్సవ సమితి నాయకులు రవీందర్ రెడ్డి,కె.నిరంజన్,సాయికిరణ్ చారి,ఆనంద్ గౌడ్,ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

**- ఉప్పల్ ఎస్హెచ్ఓ (సీఐ) రామలింగారెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వైభవంగా నిర్వహించాలని ఉప్పల్ ఎస్హెచ్ఓ (సీఐ) రామలింగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులు, వినాయక మండపాల ప్రతినిధులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రామలింగారెడ్డి మాట్లాడారు...ఉత్సవాల నిర్వహణలో పోలీసుల బందోబస్తుకు, భద్రతా నిబంధనలకు మండప నిర్వాహకులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.మండపాల ఏర్పాటుకు సంబంధించి సింగిల్ విండో విధానం ద్వారా ముందస్తు అనుమతులు తీసుకోవాలి అని సూచించారు.ప్రతి వినాయక మండపం వద్ద భద్రతా పరమైన చర్యల్లో భాగంగా తప్పనిసరిగా సిసి టీవీ కెమెరాలను అమర్చుకోవాలి అని తెలిపారు.విద్యుత్ వైర్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలకు తావులేకుండా విద్యుత్ శాఖ అధికారుల అనుమతితో కనెక్షన్లు పొందోలని సూచించారు.మండపాల వద్ద భక్తుల రద్దీని నియంత్రించేందుకు,రాత్రి వేళల్లో పర్యవేక్షణకు నిర్వాహకుల తరఫున 24 గంటలూ వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి అని చెప్పారు. శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.నిర్వాహకులు ట్రాఫిక్ సమస్యలు, శోభాయాత్ర మార్గాలు,నిమజ్జన ఏర్పాట్లపై తమ సూచనలు, సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.నిర్వాహకులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తూ, పోలీసు శాఖ తరఫున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీఐ భరోసా ఇచ్చారు. ఉప్పల్ ప్రాంతంలో నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై లు, పోలీసు సిబ్బంది,ఉప్పల్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు,సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సంస్కృతీ సంప్రదాయాలు అవసరం

**- పుడమి హైస్కూల్ ప్రిన్సిపల్ పద్మిని**

**- పుడమి హైస్కూల్లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు**

**- అలరించిన చిన్నారుల వేషధారణలు**









**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), సెప్టెంబర్3:** బోడుప్పల్ శ్రీనివాసకాలనీ లోని పుడమి హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం పాఠశాల ప్రాంగణంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు, రాధల వేషధారణలో అలరించారు.ఉట్టి కొట్టే ఘట్టం విద్యార్థులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పద్మిని మాట్లాడుతూ.. 2008లో ప్రారంభమైన తమ పుడమి పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు భారతీయ సంస్కృతీసంప్రదాయాల ప్రాధాన్యాన్ని తెలియజేయడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.విద్యాబుద్ధులతో పాటు నైతిక విలువలను నేర్పించడమే తమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. శ్రీకృష్ణుని జీవితం ప్రతి ఒక్కరికీ ధర్మం, సమయస్ఫూర్తి, సోదరభావాన్ని నేర్పుతుందని వివరించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.